

మరణ శాసనం
...Judgment
VIJAYARKE
విజయార్కె
విజయార్కె

# MARANA SHASANAM

Judgment
(Published In AndhraBhoomi Weekly)
by
**VIJAYARKE**



vijayarke06@gmail.com
manrobocreations@gmail.com
website : www.manrobo.com



Price Rs. 100/-
First Edition : 2000
Second Edition : 11 July 2017

Cover Page Concept
**MANROBO CREATIONS**

DTP
**Akhilaja**
Cover Design
**Thirunahari Srikanth**
Cell : 9490553331

Copies available at
**kinige.com**
**manrobocrations@gmail.com**
**www.manrobo.com**

Publications
**MANROBO PUBLICATIONS**

# ప్రారంభం

విశాలమైన జైలు ఆవరరణను ఆక్రమించుకున్న చీకటి వెళ్లి పోవడానికి సున్నద్ధమవుతోంది. తెల్లవారడానికి ఇంకా కొద్ది సమయమే వుంది. జేగురురంగు జైలుగోడలు వెలవెలపోతున్నాయి. ఖైదీలు నిద్రపోతున్నారు.

సెంట్రీల పహారా శబ్దం తప్ప మరే శబ్దమూ లేదు. శ్మశానానికీ జైలుకూ పెద్దగా తేడా లేదేమోననిపిస్తోంది అక్కడి వాతావరణం చూస్తుంటే.

శ్మశానంలో శవాలు వుంటాయి. జైలులో జీవశ్చవాలు వుంటాయి.

ఆవేశమో, ఆకలి బాధో, నిరాశ నిస్పృహలో, కక్షలూ కార్పణ్యాలో... ఏమైతేనేం నేరం చేయడానికి - జైలుకు రావడానికి.

ఖైదీలందరూ నిద్రపోయినా మూలగా వున్న ఓ సెల్‌లో ఖైదీ మాత్రం మోకాళ్లమీద తన తల పెట్టుకుని కూచున్నాడు. ఏడ్చి ఏడ్చి అతని కళ్లల్లో నీళ్లు ఎప్పుడో ఇంకిపోయాయి.

తను చావబోతున్నాడు. తనకు మరణశిక్ష విధించారు. ఎంత

విచిత్రంగా ఉంది. ప్రపంచలో ఏ మనిషికీ తనెప్పుడు చనిపోతాడో తెలియదు. కానీ సెక్షన్302 పుణ్యమాని తనకు మాత్రం తెలుసు. తను చనిపోతాడు. ఒక్కరోజు ముందుగా తనక మరణం గురించి తెలుస్తుంది.

(ఉరిశిక్ష పడ్డ ఖైదీకి ఇరవై నాలుగు గంటలు ముందుగా 'తన మరణం' గురించి తెలియజేస్తారు)

ఆ ఇరవై నాలుగు గంటలు ఎప్పుడనేది త్వరలోనే తెలుస్తుంది. తను చావడం ఖాయం. తన కళ్ల ముందే తన ఊపిరి మెల్లమెల్లగా ఆగిపోతుంది.

అలా... అలా అతను తన మరణం గురించి ఆలోచిస్తూనే వున్నాడు.

కేవలం అతను తను చనిపోవడం గూర్చే ఆలోచించడం లేదు. తను చనిపోయాక తనేమయ్యాడో తెలియని తన భార్యకోసం, తన బిడ్డకోసం....

"సార్..."

"సార్..."

"సార్? సత్యవర్థన్‌గారూ"

ఉలిక్కిపడి తన ఆలోచనలనుంచి బయటపడ్డాడు.

ఎదురుగా సెంట్రి పరమశివం.

"నువ్వా శివం" పేలవమైన ఓ నవ్వు సత్యవర్థన్ పెదవులపై కదలాడింది.

"మరో పది నిముషాల్లో నా డ్యూటీ అయిపోతుంది. రెండు రోజులు శలవు పెట్టాను. మళ్లా నేను మీకిక కనిపించను" పరమశివం గొంతు గాద్గదికమైంది.

ముందు సత్యవర్థన్‌కు అర్థం కాలేదు.

"ఈ జైలులో రకరకాల నేరస్థులను చూసాను సార్. జైలుకు వచ్చాక కూడా గూండాగిరి చేసేవాళ్లను, భయంతో రోదించేవాళ్లను చూసాను. కానీ ఎన్ని సార్లు మీరు జైలుకు వచ్చినా నన్ను నవ్విస్తూ నాకు తెలియని విషయాలు చెప్పే ఓ పెద్ద చదువుకున్న మేధావిని మిమ్మల్నే చూసాను. అలాంటి మీరు మరిక కనిపించరు సార్..." పరమశివం దాదాపు ఏడుస్తున్నట్టుగానే అన్నాడు.

సత్యవర్థన్‌కు మెల్లమెల్లగా అర్థమవుతోంది.

"మరో రెండురోజుల్లో మిమ్మల్ని ఉరి తీస్తున్నారు సార్" చెప్పలేక

చెప్పాడు. "మామూలుగా మీకు ఓ రోజు ముందుగా చెబుతారు. మీవాళ్లకు రెండురోజులు ముందుగా తెలియజేస్తారు. మీ వాళ్లెవరూలేరని మీరు చెప్పారట గదా. ఆ విషయమే మాట్లాడుకుంటుంటే విన్నాను. నేనిలా మీకు ముందుగా తెలియజేయడం తప్పే... కానీ మనసు ఉండబట్టలేక..." ఏడుపును బలవంతంగా ఆపుకుంటూ చెప్పసాగాడు పరమశివం.

జైలు ఊచల నుంచి సత్యవర్ధన్ చేయి మెల్లమెల్లగా జారిపోసాగింది. కింద కుప్పలా కూలిపోయాడు.

"మిమ్మల్ని బాధపెడితే నన్ను క్షమించండి సార్". పరమశివం చేతులు జోడించాడు.

"లేదు శివం... నువ్వు నువ్వు నాకో సాయం చేయాలి..." ఓ నిర్ణయానికి వచ్చి అన్నాడు సత్యవర్ధన్.

"చెప్పండి... కనీసం మీ చివరి క్షణాల్లో అయినా" అతని మాటలింకా పూర్తికాకుండానే...

"నేను నా వాళ్లెవరూ లేరని చెప్పాను. కానీ వున్నారు. ఒకే ఒక వ్యక్తి. అది నా చివరి కోరికగా కోరుతాను. ఈ లోగా నేనో కవర్ ఇస్తాను... అది ఓ వ్యక్తికి అందజేయాలి... ఈ ఒక్క సాయం..."

"అలాగే సార్. మీరు త్వరగా రాసివ్వండి. తిరిగి మిమ్మల్ని చూడలేను. కనీసం ఈ సాయం అయినా చేసి" బాధతో తల పక్కకు తిప్పుకున్నాడు.

సత్యవర్ధన్ చేతులు వణుకుతున్నాయి.

పది నిముషాల్లో ఉత్తరం రాయడం పూర్తిచేశాడు. సెంట్రీ శివం చేతికి ఇచ్చాడు.

"నేను చనిపోయినా నా చావుకు కారణం ఈ ప్రపంచానికి తెలియాలి మిత్రమా" సత్యవర్ధన్ మనసు ఆక్రోశించింది.

"నేను తిరిగి వచ్చేసరికి ఈ సెల్‌లో మరో ఖైదీ మరణం కోసం ఎదురుచూస్తూ ఉంటాడు" వైరాగ్యంతో కూడిన ఆలోచన పరమశివాన్ని కదిలించింది.

కవర్ జేబులో పెట్టుకుని చివరిసారిగా మోకాళ్ల మీద తల పెట్టి ఏడుస్తున్న సత్యవర్ధన్‌ను చూసి బరువెక్కిన మనసుతో ముందుకు కదిలాడు.

భవిష్యత్తులో జరగబోయే ఓ అద్భుతానికి ఇది నాంది.

# 1

భారత చలనచిత్ర ప్రపంచంలో సూపర్‌స్టార్‌గా వెలుగుతున్న సాకేత్‌గారికి స్వాగతం... సుస్వాగతం...''

ప్రధాన రహదారుల్లో బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. ముందుగా పైలట్ కారు, ఆ తరువాత మరో అదడజను కార్లు ఆ తరువాత ఓ పెద్ద ఖరీదైన కారు వచ్చి ఆగింది. అందులో నుంచి సాకేత్ కిందకిదిగాడు. హెలికాప్టర్ నుంచి పూలవర్షం కురుస్తోంది. సూపర్ స్టార్ అమితాబ్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, తెలుగు మెగాస్టార్ చిరంజీవి తదితర ప్రముఖ తారలు సాకేత్‌ని అభినందించారు. ఒక్కొక్కరి అభినందనలు స్వీకరిస్తూ మేకప్ రూమ్ వైపు నడిచాడు. జనాన్ని, అభిమాన ప్రభంజనాన్ని కంట్రోల్ చేయటం పోలీసుకులకు కష్టమవుతోంది.

''సార్! మీకోసం శ్రీదేవి, మాధురీదీక్షిత్‌లు వచ్చారు'' సెక్రటరీ వినయంగా చెప్పాడు.

వాచీవంక చూసుకుని ''వన్ మినిట్'' అంటూ మేకప్‌లో మునిగిపోయాడు.

''షాట్ రెడీ సార్'' కోడైరెక్టర్ వినయంగా చెప్పి ముందుకు కదిలాడు.

''సార్ శ్రీదేవి, మాధురీదీక్షిత్ మీకోసం...'' నసిగాడు సెక్రటరీ.

''సార్! షాట్ రెడీ...'' కోడైరెక్టర్ నసుగుతున్నాడు.

''అబ్బబ్బ... శ్రీదేవి, మాధురీదీక్షితా? షాటా? తేల్చి చెప్పండి'' కోపంగా జుట్టు పీక్కుని అన్నాడుసాకేత్.

జనం గోలగోలగా అరుస్తున్నారు.

''సైలెన్స్... సైలెన్స్...'' కోపంగా అరిచాడు సాకేత్.

జనం మరింత గోలగా అరుస్తూ ముందుకు కదిలారు.

''సెక్యూరిటీ'' కోపంగా పిలిచాడు సాకేత్.

''సెక్యూరిటీ కాదు... ఇంకా సేపు ఇలాగే వుంటే ఈ జనం మనల్ని పచ్చడి పచ్చడి చేస్తారు.''

''సెక్రటరీ దిసీజ్ టూమచ్''

''నేను సెక్రటరీనా?'' కోపంగా చూస్తూ గుర్రుగా అన్నాడు మూర్తి.

కళ్లు తెరిచాడు సాకేత్.

ఎదురుగా జనం అరుస్తున్నారు. మూర్తి చొక్కా చిరిగివుంది.

"మనమెక్కడున్నాం?" మెల్లిగా అడిగాడు సాకేత్.

"స్టేజీమీద వున్నాం. నువ్వు స్టేజీ ఆర్టిస్టువి. నేను బుద్ధిలేక నీతో పాటు డ్రామా ఆడ్డానికి వచ్చిన వెధవన్నర వెధవని. చూడు... ఆడిటోరియాన్ని ఫుట్‌బాల్ స్టేడియంలో కుర్చీలతో జనం ఎలా ఆడుకుంటున్నారో. విరిగిన కుర్చీలకు, చిరిగిన కర్టెన్లకు మనమే డబ్బులు కట్టాలి. వెంటనే లేచి పరిగెత్తు. లేకపోతే నీతో పాటు మా ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోతాయి" అంటూ మూర్తి లేచాడు.

"అంటే నా సినిమా ఓపెనింగ్ - అమితాబ్, మోహన్‌లాల్, రజనీకాంత్, చిరంజీవి రావడం, శ్రీదేవి, మాధురీదీక్షిత్‌లు నాకోసం వెయిట్ చేయడం..."

"అంతా కల... నీ భ్రమ, మా ప్రారబ్దం. శుభ్రంగా నాటకం ప్రారంభం అయిన అయిదు నిమిషాలకే నీకిలాంటి దిక్కుమాలిన కల రావడం, మా శ్రాద్ధానికే..." మరో మిత్రుడు సుధాకర్ తల బాదుకున్నాడు.

పెద్ద పబ్లిసిటీతో ప్రారంభమైన నాటకం సాకేత్ ఊహాలోకానికి వెళ్లి రసాభాస చేయడం వల్ల ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించి వాళ్ల వీరంగాన్ని చూడాల్సి వచ్చింది.

***

రాత్రి పదకొండు దాటింది.

నలుగురు మిత్రులు రోడ్డు మీద నడుస్తున్నారు.

ముగ్గురి చొక్కాలు చిరిగిపోయి వున్నాయి. సాకేత్ మొహానికి టమోటాలు అతుక్కుపోయాయి.

"సాకేత్... నీకిదేం పోయేకాలం చెప్పు. నువ్వు భవిష్యత్తులో పెద్ద హీరో అయితే అవ్వొచ్చుగాక... కానీ ఇలాంటి కలలన్నీ స్టేజీమీద నాటకం ఆడుతున్నప్పుడు కనొద్దని లక్ష సార్లు చెప్పాం. ఈ సారి నువ్వు అక్కర్లేదు. మేమే ఏదో తంటాలు పడతాం" మూర్తి ఉక్రోషంగా అన్నాడు.

సాకేత్ మూర్తివైపు జాలిగా చూసి ఓ నవ్వు నవ్వాడు.

"నువ్వా... ఎప్పుడైనా నీ ఫేస్ అద్దంలో చూసుకున్నావా? సుడిగాలి వీస్తేబంగ్లాదేశ్ బోర్డర్‌లో పడతావు" అన్నాడు మొహానికి అంటిన టమోటాని

చేత్తో తీసేస్తూ.

"వాడు కాకపోతే నేను... ఏంటి పెద్ద నువ్వు లేకపోతే హీరో వేషం వేయలేమనుకున్నావా?" రమణ కోపంగా అన్నాడు.

మరోసారి నవ్వి "స్టేజీమీద పేపర్ వెయిట్‌లా కనిపిస్తావు. నీ పర్సనాలిటికీ అటు విలన్‌కీ, ఇటు హీరోకి మధ్య ఉంటుంది" తాపీగా అన్నాడు.

"మరి నా పర్సనాలిటీ గూర్చి కూడా చెప్పు" తన పర్సనాలిటీవైపు చూస్తూ అడిగాడు చివరి ప్రయత్నంగా మోహన్.

"నువ్వు కాస్త బెటర్. సర్కస్‌లో బఫూన్‌గా పనికొస్తావు" ఉడికిస్తూ అన్నాడు.

ముగ్గురూ రోడ్డుపక్కనే ఉన్న రాళ్లందుకున్నారు. ప్రమాదం కనుచూపు మేరలో వుందని అర్థమైంది సాకేత్‌కి.

"చూడండి ఫ్రెండ్స్. పొరపాట్లు మానవుడికి సహజమ్స్. మీరిలా ఉద్రేకమ్స్ పడొద్దు. నెక్స్‌ట్ వీక్ ఓ ప్రోగ్రామ్ ఆరేంజ్ చేద్దాం. అప్పుడు బుద్ధిగా స్టేజీమీద నటించేస్తాను."

"రేపు ఆ ఆడిటోరియంకు కట్టాల్సిన డబ్బుల గూర్చి ఆలోచించు. నువ్వు బుద్ధిగా వుండివుంటే ఓ వెయ్యి మిగిలేది. ఇప్పుడు ఓ వెయ్యి ఎదురు తగిలేలా వుంది" మూర్తి చెప్పాడు.

"రేపటి సంగతి రేపు ఉదయం ఆలోచిద్దాం. మా ఇల్లు వచ్చేసింది. లోపల కడుపులో రకరకాల జంతువులు పరుగెడుతున్నాయి" అంటూ ఫ్రెండ్స్‌కి గుడ్ నైట్ చెప్పి ఇంటివైపు నడిచాడు.

***

ఇంటిముందు లైటు వెలుగుతోంది. మెల్లగా కిటికీ దగ్గరికి నడిచి తలుపు ఓరగా తెరిచాడు. వరండాలో వాలుకుర్చీలో నిద్రపోతున్నాడు తండ్రి.

"అంటే మంచికోపం మీద వున్నట్టే. తనని గట్టిగా కడిగేయాలనుకున్నప్పుడు అలా వాలుకుర్చీలో కూచుని ఎదురుచూస్తాడు.

కాస్త ముందుకు దృష్టిని సారించాడు. చెల్లెలు సంయుక్త అన్నయ్యవైపే చూస్తోంది. సాకేత్ కళ్లు ఆనందంతో మెరిసాయి.

మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి శబ్దం కాకుండా

తలుపు తీసింది. సాకేత్ చెప్పులు చేత్తో పట్టుకుని లోపలికి వచ్చాడు.

"ఇంత లేటయిందేమిటి?" వంట గదిలోకి అడుగుపెడుతూ అడిగింది సంయుక్త.

నాటకం అయిపోయాక మా నాటకాన్ని చూసిన జనం ఆనందం పట్టలేక నన్ను అభినందిస్తూ ఆటోగ్రాఫ్‌ల కోసం ఎబడ్డారు" నోటికొచ్చిన అబద్ధం చెప్పేసాడు.

"మరి ఈ టమోటాలు షర్టుమీద ఎందుకు పడ్డాయి?" అనుమానంగా అన్నయ్యా వాలకాన్ని చూసి అడిగింది సంయుక్త.

"అబ్బబ్బ... నీకన్నీ అనుమానాలే. ముందు అన్నం పెట్టవే" టాపిక్ మారుస్తూ అన్నాడు.

"మరేం లేదు. మీరేసే నాటకం అద్భుతంగా ఉంటుందని మా ఫ్రెండ్ భ్రమరాన్ని పంపించాను. అదొచ్చి చెప్పింది."

గతుక్కుమన్నాడు సాకేత్.

"ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేసారటగ, మీ అన్నయ్యను, వాళ్ల ఫ్రెండ్స్‌ని భలే సత్కరించారని చెప్పింది" సాకేత్ వైపు చూస్తూ అంది.

"మీ ఫ్రెండ్ నాటకానికి వచ్చిందని ముందే చెప్పొచ్చుగా"

"అద్సరే. నీకోసం నాన్నగారు ఇప్పటివరకు చూసి నిద్రపోయారు. నువ్వొస్తే తనని లేపమన్నారు."

"అంటే ఇప్పుడు లేపి చెబుతావా?"

"నువ్వన్నం తిన్నాక చెబుతాను."

"వద్దు. నేను పడుకున్నాక చెప్పు."

"ఏమిటో మీ ఇద్దరి మధ్య చచ్చే చావొచ్చింది" అంటూ ఠక్కున ఏదో గుర్తుకు వచ్చినదానిలా-

"ఒరేయ్ అన్నయ్యా... నీకోసం ఎవరో పరమశివం అని ఒకాయన వచ్చాడు. ఉదయం నుంచి నీకోసం తిరుగుతున్నాడు. గంట క్రితం కూడా వచ్చాడు. నువ్వు ఆడిటోరియంలో వున్నావని చెబుదామంటే నాన్న అక్కడే వున్నాడు."

"పరమశివమా? అలాంటి పేరుగల వాళ్లెవరివద్దా నేను అప్పు తీసుకోలేదే. బహుశా కాస్ట్యూమ్స్ అద్దెకు తీసుకున్నానేమో" మెల్లగా అన్నాడు

సాకేత్.

"అతనికి నీతో ఏదో అర్జెంటు పని వున్నట్టనిపించింది" సరిగ్గా అప్పుడు...

ఇంటి ముందు ఎవరో తలుపు కొట్టిన శబ్దం వినిపించింది. అన్నం తింటున్న సాకేత్ ఉలిక్కిపడ్డాడు.

వాలుకుర్చీలో పడుకున్న శాంతమూర్తి కళ్లు తెరిచాడు. సంయుక్త కంగారుగా వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా పరమశివం.

"ఆ వెధవింకా రాలేదు నాయనా! అయినా నాకు తెలియక అడుగుతాను. ఉదయంనుంచి వాడికోసం తిరుగుతున్నావ్ వాడికేమైనా అప్పుఇచ్చావా?" అనుమానంగా అడిగాడు.

ప్లేటులో చివరి మెతుకు తిని పక్కనపెట్టి చేతులు కడుక్కొని వరండాలోకి వచ్చాడు సాకేత్.

వంటగదిలో నుంచి వచ్చిన సాకేత్‌ను చూసిన శాంతమూర్తి వరుచుకుపడ్డాడు.

"అయినా నిన్ను కాదురా... నిన్ను వెనకేసుకొస్తున్న దీన్ననాలి. అన్న కూడా తిన్నావా? వెరీగుడ్..." ఇంకా ఏదో అనబోయాడు.

కానీ సాకేత్ అదేమీ పట్టించుకోకుండా పరమశివం దగ్గరికి వెళ్లి "నేనేనండి సాకేత్‌ని" అన్నాడు.

"ఒక్క క్షణం ఇలా నాతో రండి" అంటూ సాకేత్ చేయి పట్టుకుని పక్కకు లాక్కుపోయాడు.

"సంయూ... తలుపు పెట్టు. వాణ్ని రానివ్వకు..." కోపంగా అన్నాడు కూతురివైపు చూస్తూ శాంతమూర్తి.

## 2

అక్కడ శబ్దం భయంగా నిశ్శబ్దం ఒడిలో ఒదిగిపోయింది. అంత చలిలో మొహానికి చెమటలు పట్టాయి.

"ఇది... ఇది నిజమా?" వణకుతున్న పెదవులతో అడిగాడు సాకేత్.

"అతనికివిధించిన ఉరిశిక్ష సాక్షిగా నిజం. మీకోసం ఉదయం నుంచి ప్రయత్నిస్తున్నాను. మీకెలాగైనా ఈ కవరు ఇవ్వమని చెప్పాడు. ఇరవై నాలుగు గంటలే అతనికి ఈ భూమి మీద బ్రతకడానికి వ్యవధి వుంది.

చివరిసారిగా నిన్ను చూడాలని వుందని చెప్పాడు. ఈ కవరు మీకు అందజేయమన్నాడు. అతన్ని ఎన్నోసార్లు ఓ ఖదీగా చూసాను. చివరిసారిగా అతన్ని ఉరిశిక్ష పడ్డ ఖైదీగా చూస్తున్నాను. జైలులో నేరస్థులను చూసి రాటుతేలిన ఈ శరీరం అతడ్ని చూసి కదిలిపోయింది. అతను బ్రతకడానికి నేరస్థుడయ్యాడు. అతని బాధ చూడ లేక మీ దగ్గరకువచ్చాను. అతడ్ని నేను మరిక చూడలేను. మీరైనా చివరిసారిగా అతడ్ని చూడండి'' అంటూ కవరు సాకేత్ చేతిలో పెట్టి వెనుదిరిగాడు పరమశివం.

స్థాణువులా నిలబడిపోయాడు సాకేత్.

ఇది కలా? నిజమా? భ్రమా? వాస్తవమా?

సత్యవర్ధన్‌కు ఉరిశిక్షా?

ఈ నిజాన్ని జీర్ణం చేసుకోలేకపోతున్నాడు. తనతో చదివిన ఓ సహవిద్యార్థి. బ్లాకులో టిక్కెట్టు తీసుకోమంటే హమ్మో... పోలీసులు చూస్తే బొక్కలోకి తోస్తారని భయపడిపోయే సత్యవర్ధన్ హత్య చేసాడా? హంతకుడయ్యాడా? వీధి అరుగు మీద కూర్చుండిపోయాడు.

అతని చేతి పిడికెట్లో కవరు నలిగిపోతుంది.

***

తెల్లవారుఝామున నాలుగు గంటలైంది.

పొడవాటి వరండాలోఇద్దరు వ్యక్తులు నెమ్మదిగా నడుస్తున్నారు.

ఇద్దరు ఒక సెల్ ముందు ఆగారు. కిర్రుమంటూ తెరుచుకున్న తలుపు శబ్దానికి తలెత్తాడు. అతని కళ్లల్లో నుంచి ఉరికి రావడానికి కన్నీళ్లు లేవు. అవెప్పుడో మనసు పొరల్లో ఇంకిపోయాయి.

ఓ వ్యక్తి సత్యవర్ధన్‌కు కొత్త యూనిఫాం ఇచ్చాడు. ఉరికి ముందు కొత్త బట్టలు ఇస్తారు. బలికి ముందు మేకను అలంకరించినట్టు.

ఇపుడు అతనిలో ఏ ఫీలింగూ లేదు. ఒకే ఒక ఆలోచన అతడ్ని వేధిస్తోంది.

సాకేత్ వస్తాడా? తన కోర్కె నెరవేరుతుందా? మరణం అనివార్యమని అది క్షణాల్లో జరుగుతుందని తను విగత జీవుడవుతాడని తెలిసాక ఏర్పడే భావం బహూశా వేదాంతపరంగా వుంటుందేమో.

మిగతా ఖైదీలందరూ ఆదమరిచి నిద్రపోతున్నారు. తెల్లవారాక తమలో

ఓ ఖైదీ ఉరి తీయబడ్డాన్న విషయం తెలుస్తుంది ఇది వాళ్లకు మామూలే.

అతడి ఆరోగ్యాన్ని డాక్టర్లు పరీక్షించారు. ఈనారోగ్యంగా లేడని డాక్టర్లు తప్పకుండా ధ్రువీకరించాలి. అలా ధ్రువీకరిస్తేనే ఉరి అమలు జరుగుతుంది.

(పాత జానపద కథల్లో, సినిమాల్లో సమస్త క్షుద్రశక్తులు లభించాలంటే ఆరోగ్యంగా ఉన్న ఓ అదృష్ట జాతకుడ్ని బలి ఇవ్వాలని, అతడు అవిటివాడు, అంగవైకల్యం వున్నవాడు కాకూడదని నియమాలుండేవి)

సత్యవర్ధన్ కొత్త బట్టలు వేసుకున్నాడు. పెళ్లిలో కట్టుకున్న మధుపర్కం గుర్తొచ్చింది.

అతడి చేతులు వెనక్కు కట్టబడ్డాయి. జైలులో గంట కొట్టింది నాలుగున్నర అయినట్టు.

మచ్చల్నీ, మిగితా గుర్తుల్ని పరీక్షించి అతడే ఉరితీయబడే వ్యక్తిగా ధ్రువీకరించి రాసుకున్నారు.

ఆ తరువాత వారెంటు చదవబడింది.

"ఓ వ్యక్తిని ఘోరంగా హత్య చేసావన్న కారణంగా ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302ను అనుసరించి నిన్ను ఉరి తీస్తున్నారు"

సరిగ్గా అదే సమయంలో సాకేత్ జైలు దగ్గరకి వచ్చాడు.

"నీ ఆఖరి కోర్కె ఏమైనా వుందా?"

"నా కోర్కె మీకు ముందే చెప్పాను. జైలు బయట నా స్నేహితుడు వున్నాడు. అతడు నన్ను ఉరి తీస్తుంటే చూడాలి. మీ జైలు మాన్యుల్ ఒప్పుకుంటుందో లేదో తెలియదు. కానీ ఈ ఒక్క కోర్కె తీర్చండి. అదీ దూరం నుంచే."

జైలు ఉన్నతాధికారికి దైవభక్తి, దానికితోడు మానవత్వం పాలు ఎక్కువ. జైలు మాన్యూల్‌లో లేని ఎన్నో పనులు జరుగుతూ వుంటాయి. జైలులో తాగేవాళ్లు, కలర్ టీవీలో బ్లూఫిలిం చూసేవాళ్లు... వీళ్లకన్నా ఉరి తీయబడే వ్యక్తి చివరికోరిక తప్పు కాదేమో అనిపించింది. అతను మనస్సాక్షికి కట్టుబడ్డాడు.

***

సత్యవర్ధన్ కాళ్లు దగ్గరికి చేర్చబడ్డాయి.

దూరంగా సాకేత్ నిలబడి ఉన్నాడు.

సత్యవర్ధన్ సాకేత్‌ని గమనించాడు.

"చూడు మిత్రమా! నా మరణాన్ని చూడు. మరో కొద్ది క్షణాల్లో నా మొహం మీద నల్ల గుడ్డ కప్పుతారు. ఆ తరువాత నేను ఉరికి బిగుసుకుపోతాను. గిలగిల కొట్టుకుంటూ నా ఊపిరిని కోల్పోతాను. ఆ తరువాత కూడా నా మృతదేహాన్ని చూడు.

ఇందుకు కారణమైన ఈ వ్యవస్థను నువ్వు మార్చు మిత్రమా. నాటకంలో పాత్రలో జీవించే నువ్వు ఈ వ్యవస్థకు శస్త్ర చికిత్స చేసే ఓ శస్త్రానివికా. నా కోర్కె తీర్చు మిత్రమా...

నా చావుకు కారణం ఈ ప్రభుత్వమే. చదువుకుంటే ఓ పూట కడుపు నింపని ఈ ప్రభుత్వం చట్టం, నేరం చేస్తే నా కడుపు నింపింది. అందుకే నా ఆకలి బాధ తీర్చుకోవడానికి దొంగనయ్యాను. హంతకుడినయ్యాను.

ఇప్పుడు చావంటే భయమేస్తోంది. ఈ చావు నన్ను ఓడించినా నువ్వు గెలవాలి. అందుకే నన్ను ఉరితీసే ఈ దృశ్యం చూడు మిత్రమా" ఎలుగెత్తి అరుస్తున్నాడు.

కొద్ది క్షణాల్లో అతని మొహం మీద నల్లగుడ్డ కప్పబడింది. అరుగు మధ్యలో చెక్క తాపడం వుంది. దాని పక్కనే లివర్. సత్యవర్ధన్ చెక్క తలుపుమీద నిలబడి వున్నాడు. అతని మెడకు ఉరితాడు బిగిసింది.

ఓణాల్లో అతనిప్రాణాలు గిలగిల కొట్టుకుంటూ విలవిల్లడుతూ అనంత వాయువుల్లో కలసిపోయాయి.

సాకేత్ చలించిపోయాడు.

అతని కళ్లు చెమ్మగిల్లాయి.

అతని మనసు చెమ్మగిల్లింది.

అక్షరాలు సైతం ఆ దృశ్యాన్ని చూసి చెమ్మగిల్లాయి.

మరణాన్ని చూసి చలించిన గౌతమబుద్ధుడిలా సాకేత్ వెనక్కి తిరిగాడు కానీ...

అతనిలో వైరాగ్యం లేదు. కసి వుంది. ఆలోచన, ఆవేదన వుంది. ఆవేశమూ వుంది.

***

ఆకాశానికి- భూమికి మధ్య చీకటి పరదా వేలాడుతోంది. నల్లటి తారు రోడ్డు మృత్యువుల్లా భయంకరంగా కనిపిస్తోంది. అర్ధరాత్రి కావడం వల్ల జనసంచారం లేదు - అప్పుడప్పుడు వెళ్లే లారీల మోతలు తప్ప.

యుద్ధంలో రక్తపాతాన్ని చూసి మనసు వికలమై అశోకుడిలా సర్వం కోల్పోయిన సామ్రాట్టులా సాకేత్ నడుస్తున్నాడు.

ఉదయం నుంచి పిచ్చి పట్టినట్టు ఎక్కడెక్కడో తిరిగాడు. ఓ మనిషి చివరి శ్వాసను చూసే దౌర్భాగ్య క్షణాల్ని తిట్టుకుంటూ నడుస్తున్నాడు. ఉరితాటిపై విలవిల్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన తన మిత్రుడి పార్థివ శరీరం గుర్తుకొచ్చి చిగురుటాకులా వణికిపోతున్నాడు.

ఆదారుణాన్ని చూసి అప్పటివరకూ ఘనీభవించిన ఓ మబ్బుతునక చలించి కన్నీరై, నీరై, నేలపై వర్షమై వర్షిస్తోంది. ఆ చినుకుల్లో తడిసిపోతున్నా అలాగే నడుస్తున్నాడు.

జేబులో సత్యవర్ధన్ రాసిన ఉత్తరం తడిసిపోయింది. ఆ ఉత్తరంలో ఉన్న అక్షరాలు మౌనం వీడి గళం విప్పాయి.

***

మిత్రమా...

ఈ ఉత్తరం చదివేసరికి నేను నీకు కనిపించనంత దూరం వెళ్లిపోతాను. నా చివరిక్షణం నిన్ను బాధించి కదిలించి కంటతడి పెట్టిస్తుందని తెలుసు. అయినా మనసు విప్పి చెప్పుకోవడానికి ఎవరూ లేక చివరి క్షణాంలో నీకీ ఉత్తరం రాస్తున్నాను.

నీకూ, నాకూ వున్న పరిచయం స్వల్పమే. కానీ ఆ స్వల్ప పరిచయంలోనే నువ్వంటే గౌరవం ఏర్పడింది. నీకు తెలుసు మిత్రమా నా గతమేమిటో.

నేను భవిష్యత్తులో ఏ కలెక్టర్‌ను కావాలనో ఇంజనీర్ కావాలనో చదువుకోలేదు. చిన్నతనం నుంచీ పేదరికాన్ని అనుభవించిన నేను ఈ పేదరికం నాతోనే అంతమైపోవాలని కష్టపడి చదివి ఓ ఉద్యోగంలో స్థిరపడి హాయిగా బ్రతకాలని కోరుకున్నాను. మధ్య తరగతి మనస్తత్వం కదూ.

వీధిలైట్ల కింద చదువుకున్నాను. సరదాలు, సంతోషాలు, కోరికలూ, ఆశలూ, అన్నీ... అన్నింటినీ సమాధి చేసుకున్నాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Marana+Sasanam

* * *